# పెండ్లికి ముందు, పెండ్లి తరువాత



అన్నిరకములైన వ్యాధులను ఇంకా నపుంసకత్వాన్ని, హస్త ప్రయోగము వలన నరాల బలహీనతకు, స్వప్న మందు వీర్య స్కలనమువలన బల హీనతకు(V.D.) గనేరియా, సిఫిలిస్, ఇంకా సంతానము లేనివారు సంతానమును కలిగించుకోండి. ఈ వ్యాధులకు సుమారు ఎన్నో సంవత్సరములు అనుభవముగల డాక్టర్ మల్లిక్ Y.C. (Govt. Regd.) గారితో చికిత్స పొంద్వలెను.

వీరి చికిత్స నుంచి వేలాది ప్రజలు రోగముల నుంచి సుఖపడినారు.

సూచనము: మీకు ఏ రోగము వున్నా పర స్థలమునుంచైనా పోస్టుద్వారా ప్రత్రము వ్యవహారించుకొని మందులు పోస్టు పార్సిల్ ద్వారా తెప్పించుకుని ఉపయోగించుకొనవచ్చును. మీరు మీ దాంపత్య సుఖమును పొందండి.

సంప్రతించువేళలు: ఉదయం 10 గం. మంచి సాయంత్రం 8 గం. వరకు

ఆదివారం 10 to 1 P.M.

**Dr. MALLIK Y.C.**

**MODERN DISPENSARY**

**ESTD - 1960**

1st Floor, Near Venkatesa Talkies, Narayanaguda,

**HYDERABAD - 500 029,**

Phone: 63449


"అరె! ఏమైందిరా ఎంకా? - అట్టా పరుగెత్తుకొచ్చాండవ్."

"అయ్యా!... అయ్యా...!"

"ఏం జరిగిందిరా? కాయా...? పండా?"

"పండేనయ్యా! ... కాని..."

"ఆయ్. అద్గదీ. అట్టుండాల... పుల్లలా... మనోల్లు పెద్ద పులులు... రా! ఇట్టా కూసో అరే!... సేతికేమైందిరా? - అంత లావుగా గుడ్డ సుట్టినవ్"

"యాటకొడేల్తో ఏసిరయ్యా"

"సంపలేకపోయ్యినవ్ - నాకొడుకుల్ని"

"మూడు తలకాయలు కోసినానయ్యా"

"అదీ... అట్టుండాల నా మనిసెంటే. వూరునివిరా నువ్వు ఎంకా! వైద్దెం సేయిచ్చామందు... ఓరే సుబ్బన్నా... ఒరేయ గవర్నమెంటు డాకటర్ను పిల్సుకరారా"

"అబ్బా! ఎంత నెత్తురు... ఎన్ని శవాలు..."

"అసలు జరిగింది యాందిరా! మిగతా మనోల్లంతా యాడున్రు?"

"వచ్చాన్రయ్యా!"

"దామ్మి అక్కడేనా జరిగింది?"

"కాదయ్యా సినిమాల్ దగ్గెర... మేము లారి నిండా జీబునిండా ఎల్లినం - బాంబులు యాటకొడేల్లతో. వాల్లూ రొండు లారీలకు మంది వచ్చిన్రు"

"రొండు లారీలొచ్చిన్రా?... ఆనక..."

"దబదబ ఆటేపోల్లు, ఇటేపోల్లం బాంబులు సేదుకున్నెం. సుట్టూ ఉన్నె జనమంతా సింసుకోని పరిగెత్తిన్రు. యాటకొడేల్లతో బాంబుల్తో అక్కడ శానా సేపు దొమ్మి జేసినం"

"పడగొట్టిన్రా వాల్లను పదమందినన్నా?"

"మనోల్లో పదిమంది పడిపొయ్యిన్రయ్యా... వాల్లూ ఎనిమిది మంది సచ్చిన్రు"

"ఛ.. ఛ.. ఛ.. ఎదవనాయాల్లారా! మొగోల్లు సచ్చిన్రటరా?"

"మన పీమొగ్గ జయ్‌గాడు బాంబులు పట్టుకోని వాల్ల మందిలోకి దూకి నలుగుర్ని సంపిండు... ఆణ్ణక్కడే వాల్లు నరికేసిన్రు..."

"అబ్బ! ఎంత తెగువ! ఎంత పౌర్సం! యీరుడంటే వాడేరా... వానికి యీ సొర్గం వాకిండ్లు తెరిసే వుంటాయి. యీరుడెప్పుడూ నరకానికి పోడురా. సావంటే వాన్దేరా! అహా... ఏమి సావు? యీర మరణం... యీరమరణం"

"అంతలో మన సినబాబు జీబేసుకొని ఆడికొచ్చిందయ్యా"

"యాందీ? సినబాబా?... సినబాబు ఆడికొచ్చిండా?... మా సినబాబా?"

"ఆ..."

"వానికేం పనుందంట అక్కడ? వానికింకా పిల్లకాయ బుద్దులు పోలే"

"సినబాబు సేతిలో తుపాకితో వచ్చిండు"

"తుపాకితోనా? అయితే తెలిసే కావాల్నే వచ్చిండన్నమాట"

"అవతల మద్దిగాన్ని, ఎల్లుగాన్ని పిట్టల్ను కాల్సినట్టు కాల్సిండు"

"సినబాబుకు దెబ్బలేంతగల్లేదుగదా?"

"సినబాబు ఉశారు సూసి మేం గూడా ముందుకు దూకినం. బాంబులేసినం, కత్తులు విసిర్నాం!"

"సినబాబుకు గాయాలేం కాలేదుగదా?"

"సోమిగాడు యాట కొడేల్తో వచ్చి సినబాబును నరకబొయ్యిండు..."

"తగిలిందా కొడేలి?"

"నే నడ్డ పడినా- నా సెయ్యి తెగింది. సినబాబు వాన్ని కాల్చి పారేసిండు"

"అంటే... సినబాబు సుట్టూ అటేపు మనుసులు సుట్టుకున్నెట్టే గదూ? ఒరే ఒరే... మీరంతా ఏమైన్రురా? సచ్చిన్రా..."

"దామ్మి బోగోరంగా జరిగిందయ్యా! వాల్లంతా

## వీర మరణం



— సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి

సచ్చిన్రు. వాల్లతోబాటే మనపక్క ఒక గొప్ప యీరుడు కూడా..."

"ఎవరు? ఎవ్వరా ఆ వీరుడు?"

"ఆయన కాయంగా సొర్గానికే పోతాడయ్యా! యీర సొర్గం. యీరమరనం పొందినోనికి యీర సొర్గమే గదంటయ్యా వొచ్చేది... ఆయన యీరసొర్గానికి పోతాడు. మనమంతా ఆయన కోసం యాడ్వగూడదయ్యా"

"ఎవ్వరా ఆయన?"

"సినబాబయ్యా!"

"రేయ్ నా కొడకల్లారా! ఎంత పన్జేసిన్రురా? ఇంత కాలం నా ఉప్పుదిని, నా బిడ్డను కాయలేక పొయ్యిన్రురా? రేయ్... నిన్ను... నిన్ను బతకనియ్యను. నిన్ను కాల్సిపారేయ్యాలోయ్...!" ●